# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )
తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ 500 027. సెల్. 9440064440

సర్క్యులర్ నెం.13/2022 తేది.11-09-2022
ఖమ్మం

డియర్ కామ్రేడ్స్,

మన యూనియన్ ఆలిండియా సమావేశాలు రాంచి (ఝార్ఖండ్) పట్టణములో తేది. 28-08-2022 నుండి 30-08-2022 వరకు ఘనంగా జరిగినవి. సుమారు 650 పైగా ప్రతినిధులు అన్ని రాష్ట్రాల నుండి హాజరైనారు. మన రాష్ట్రం నుండి (24) మంది ప్రతినిధులు హాజరైనారు. కొన్ని అనివార్య కారణాల వల్ల 17 మంది ప్రతినిధులు హాజరు కాలేక పోయినారు. తేది. 28-08-2022న జెండా వందన కార్యక్రమము తరువాత బహిరంగ సమావశము మొదలైంది. ఈ సమావేశాలకు కా॥ ఇస్లాం అహ్మద్ గారు అధ్యక్షత వహించారు. అమర్ జిత్ కౌర్, ప్రధాన కార్యదర్శి, ఎ.ఐ.టి.యు.సి. గారు, బహిరంగ సభను ప్రారంభించినారు. ఆమె దేశ విదేశాలలో కార్మికుల సమస్యలు, పి.ఎస్.యు.ల వరిస్థితిపై సుదీర్ఘంగా ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక మరియు పి.ఎస్.యు.ల వ్యతిరేఖ విధానాలను తీవ్రంగా ఎండగట్టారు. ఆ విధానాలను వ్యతిరేకించడానికి అన్ని కార్మిక సంఘాలు ఏకం కావాలని తెలియచేశారు. ఆ తరువాత స్నేహ, బి.ఎస్.ఎన్.ఎల్. ఇ.యు, ఎ.ఐ.బి.ఎస్.ఎన్.ఎల్. ఇ.ఎ, సేవా బి.ఎస్.ఎన్.ఎల్., ఎ.ఐ.జి.టి.ఒ.ఎ,. సనాటాల ప్రదాన కార్యదర్శులు సభలో ప్రసంగించారు. భోజన విరామం తరువాత బి.ఎస్.ఎన్.ఎల్. సి.ఎం.డి. గారైన శ్రీ పి.కె. పుర్వార్, శ్రీ కె.కె.సింగ్ సి.జి.ఎం. (ఝార్ఖండ్) మరియు అధికారులు సభలో పాల్గొన్నారు. సి.ఎం.డి. గారి ప్రసంగము కన్నా ముందు ఆహ్వాన సంఘము వారు శ్రీ ముకుంద్ నాయక్, (పద్మశ్రీ గ్రహీత) మరియు వారి బృందము ఆదివాసీల సాంప్రదాయము ప్రకారము సాంస్కృతిక కార్యక్రమము నిర్వహించి అందరి మన్ననలను పొందారు. ఈ కార్యక్రనకమములో సి.ఎం.డి. గారు మరియు అమర్‌జిత్ కౌర్ గారు కూడా పాల్గొనుట అందరిలో సంతోషాన్ని నింపినది. ఆ తరువాత సి.ఎం.డి. గారు ప్రసంగిస్తూ కొన్ని ముఖ్య సమస్యలపై వివరణ ఇచ్చారు.

**(1) ముఖ్యంగా మీరందరు 10 లేక 12 గంటలు పని చేయాల్సిన అవసరము లేదు కానీ మీ మీ డ్యూటీలు నిర్వహించాలని తెలియచేసారు.**

**(2) మనకు రావాల్సిన మెడికల్ బిల్స్, రికవరీస్ అన్నియు సెప్టెంబర్ నెలలో రాగలవని చెప్పారు.**

**(3) 31 అగస్టు వరకు పెండింగ్‌లో నున్న సాబ్ అమౌంట్ రూ. 200 కోట్లు ఇచ్చామని చెప్పారు.**

**(4) ప్రమోషన్‌ల గూర్చి పరీక్షలు నిర్ణీత సమయంలో నిర్వహిస్తామని చెప్పారు.**

**(5) 3వ వేజ్ రివిజన్ రావటం గవర్నమెంట్ పరిధిలో యున్నదని చెప్పారు.**

**(6) అదే విధంగా 4జిపైన, ఫైబర్ మేయింటినెన్స్ మరియు టవర్ల గూర్చి వివరంగా చెప్పారు. ఆ తరువాత మన నాయకులు స్పందిస్తూ బయపెట్టి పనిచేపిస్తామనడం కంపెనీకి మంచిదికాదని సుతిమెత్తగా చెప్పారు. బహిరంగ సమావేశము ముగిసిన తర్వాత రాష్ట్ర కార్యదర్శులు, ఆలిండియా కార్యవర్గ సభ్యులు ప్రసంగించారు. చివరగా మన ప్రధాన కార్యదర్శి సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానము ఇచ్చారు.**

కామ్రేడ్ ఝార్కండ్ సర్కిల్ కార్యదర్శి కా॥ మహబీర్ సింగ్ గారి నాయకత్వంలో వారి అనుచరులు ఏ ఒక్క కామ్రేడ్‌కు కూడా ఇబ్బంది కలుగకుండా అందరి మన్నలను పొందారు. వారు ట్రాన్స్‌పోర్టు విషయంలో, వసతి విషయంలో, భోజనాల విషయంలో ఏ ఒక్కరికి ఇబ్బంది కలుగనివ్వలేదు. సభ ప్రాంగణము ఏర్పాటు చేయుటలో వారికి వారే సాటి, మన సర్కిల్ తరపున వారందరికి శుభాభివందనములు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారు సమావేశాలకు వచ్చిన అతిధులకు సర్కిల్, ఆలిండియా ప్రతినిధులందరిని సన్మానించారు. దానిలో ప్రత్యేకంగా మన రాష్ట్ర అధ్యక్షురాలిని కూడా ఘనంగా సన్మానించారు. చివరిగా కా॥ ఇస్లాం అహ్మద్ అధ్యక్షులుగా, కా॥చందేశ్వర్ సింగ్ ప్రధాన కార్యదర్శిగా, కా॥

కె.ఎస్. శేషాద్రి డిప్యూటీ జనరల్ సెక్రటరిగా మరియు మన సర్కిల్ కార్యదర్శి, కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆల్ ఇండియా సమావేశాలలో ఈ క్రింది తీర్మాణాలు చేశారు.

**(1) 3వ వేజ్ రివిజన్‌కు అడ్డంకిగా వున్న అఫర్డబిలిటీ క్లాస్‌ను తొలగించుటకు డి.ఒ.టి. అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుట.**

**(2) బి.ఎస్.ఎన్.ఎల్.కు 4 జి, ని తొందరగా ఇచ్చుటకు చర్యలు తీసుకొనుట మరియు ఇతరటెలికం ఆపరేటర్లకు గట్టి పోటీ నిచ్చుట.**

(3) హెల్త్ గ్రూప్ ఇన్సూరెన్స్‌కు పే చేసిన ప్రిమియం బి.ఎస్.ఎన్.ఎల్. పే చేయుటకు చర్యలు తీసుకొనుట.

(4) ఒక కంపెనీలో పనిచేస్తున్న వారికందరికి ఒకే పెన్షన్ విధానమును నిర్ణయించుట.

(5) ఎన్.ఇ.పి.పి స్థానంలో కొత్త ప్రమోషన్ పాలసీ తెచ్చుటకు చర్యలు గైకొనుట. ఎస్సీ, /ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్‌లలో నున్న హక్కును పునరుద్ధరించుట.

**(6) ప్రభుత్వం బి.ఎస్.ఎన్.ఎఏల్. టవర్స్‌ను ప్రైవేట్ వారికి అమ్మే ప్రక్రియను ఆపివేయుట.**

**(7) రూల్ 8 బదిలీలు ఇచ్చుటలో నున్న ఇబ్బందులు తొలగించుట మరియు కారుణ్య నియామకాలపైనున్న బ్యాన్‌ను ఎఏత్తివేయుట గలవు.**

**(8) బి.ఎస్.ఎన్.ఎల్.లో నూతనంగా చేరినవారందరికీ 30% సూపర్ అన్వేషన్ బెనిఫిట్ రావడానికి కృషిచేయాలి.**

2) 9వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్ తేది. 12-10-2022న జరుగును. దీనిలో పోటీ చేయటానికి (14) యూనియన్‌లకు అర్హత వచ్చింది. ఎన్.ఎఫ్.టి.ఇ. బి.ఎస్.ఎన్.ఎల్. సీరియన్ నెం. (13) కావున ప్రచార కార్యక్రమానికి సన్నద్ధులమవుదాము. అబద్దాలు చెప్పవలసిన అవసరము మనకు లేదు. వాస్తవాలు తెలియచెప్పుదాము లేనిదానిని, రానిదానిని భూతద్ధంలో మనము చూపవలసిన అవసరము లేదు. అనేది నా అభిప్రాయము. ఆగస్టు 4, 5 తేదీలలో సి.ఎం.డి. గారు సర్కిల్ అధికారులతో సమావేశము జరిపినారు. చాలా విషయాలు చర్చించిన తరువాత బి.ఎస్.ఎన్.ఎల్. లో ప్రస్తుతం 62,000 మంది ఉద్యోగులున్నారు. పవర్ ప్లాంట్, యం.డి.ఎఫ్. సి.ఎస్.సి.లు మొదలుకొని అన్ని పనులు ఔట్ సోర్సింగ్ విధానముతో చేయిస్తున్నాము. కనుక స్టాఫ్‌ను తగ్గించాలనే ఆలోచనతో వయస్సు 40 నుండి లెక్క వేసి 35000 మందిని వి.ఆర్.ఎస్. ద్వారా తగ్గించినచో బి.ఎస్.ఎన్.ఎల్.పై ఆర్థిక భారము తగ్గి బి.ఎస్.ఎన్.ఎల్.కు మంచి రోజులు రాగలవని, వి.ఆర్.ఎస్. ఖర్చు నిమిత్తం కావల్సిన డబ్బుల గూర్చి ప్రపోజల్‌ను డాట్/గవర్నమెంట్‌కు పంపించాలనే నిర్ణయము వాస్తవము. అదే విధంగా అవసరమనుకుంటే ఎక్కువ పని గంటలు పనిచేయాల్సి యుంటుందని అందరు సి.జి.ఎం.లతో చెప్పారు. ముఖ్యంగా రాజస్తాన్, పంజాబ్ రాష్ట్రాలలో ఒకరిద్దరు జి.ఎం.లు, జనరల్ సర్క్యులర్ విడుదల చేసి మీరందరు 10 నుండి 12 గంటల డ్యూటీ చేయాల్సి యుంటుందని చెప్పింది కూడా వాస్తవము. ఇంత వరకు ఏది కార్యరూపం దాల్చలేదు. అవి కాగితాల వరకే పరిమితమైనవి. పనిగంటల గూర్చి కొందరు పని గట్టుకొని మేమే వీరులం శూరులమని చెప్పుట విచారకరము. అంత ముఖ్యమైన సమస్య అనుకుంటే ఎ.యు.ఎ.బి.లో చర్చించి అందోళన చేపట్టకుండా అందోళన కార్యక్రమాల పేరుతో భయాన్ని తెచ్చుట వారి విజ్ఞతకే వదిలివేస్తాము. వాస్తవాన్ని తేది. 28-08-2022న సి.ఎం.డి. ద్వారా తెలిసింది. వి.ఆర్.ఎస్. అనేది స్వచ్ఛందము. దానిని ఎవరు రుద్దరు గుర్తించుకోవాలి. మొదటి నుండి మనం చెప్పేది కూడా అదే, వి.ఆర్.ఎస్. తరువాత ఏ ఒక్క యూనియన్ ఏది సాదించలేదనేది వాస్తవం కాదా? ఈ మధ్య అందోళనలు నిర్వహించే వారి గూర్చి మీకందరికి తెలుసు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు తుచతప్పకుండ మన సి.ఎం.డి. గారు పాటిస్తారు. నిర్ణయాలు తీసుకుంటున్నప్పుడు ఏ యూనియన్‌లతో చర్చించరు. ఇది వాస్తవం కాదా? మేనేజ్‌మెంట్ ఒంటెద్దు పోకడలవల్ల బి.ఎస్.ఎన్.ఎల్. ముందుకు వెళ్ళుట కష్టంగా యున్నదనేది వాస్తవము. మేనేజ్‌మెంట్ చెప్పింది అంత విని ఊరుకుంటున్నామనేది తప్పు, మనము మరియు అందరితో కలిసి చాలా పోరాటాలు చేసాము. ఇంకా కూడా చేస్తామని తెలియజేస్తున్నాము. ఐక్యమత్యము కోసము ఎప్పుడు ముందుంటాము అని గుప్తాగారు చెప్పిన సిద్ధాంతము, గుప్తాగారు ఇలాఅనే వారు **"మనతలలు పలిగినా సరే, ఐకమత్యానికి విఘాతం రాకూడదు"** అది వస్తే మనం నిస్సహాయులమవుతాము. మమును సాధించాల్సినవి చాలా ఉన్నవి. ఐక్యంగా పోరాటాల ఫలితమే వేజ్ రివిజన్ కమిటీ ఏర్పడింది 3 సమావేశాలు జరిగినవి. స్కేల్స్ ఎలా ఉండాలనే

దానిపై ఏకాభిప్రాయము వచ్చింది మిగిలిందల్లా "ఫిట్మెంట్" అది సాదించడానికి చర్చించి పోరాటాలు చేద్దాము. అంతే కానీనిరుత్సాహపడవలసిన పనిలేదు. కొంత ఆలస్యము జరిగింది వాస్తవం దానికి చాలా కారణాలున్నవి.

బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థికంగా బలపడాలంటే 4జి / 5జి కావాలి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం బి.ఎస్.ఎన్.ఎల్.పై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నది. ఉద్యోగులను తగ్గించి, లక్షాలు ఖర్చుచేసి, ఔట్ సోర్సింగ్ విధానముతో బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థికంగా బలపడదని తెలియచేస్తున్నాము. కార్యాచరణ చూపించాలి అప్పుడే బి.ఎస్.ఎన్.ఎల్.కు మంచి రోజులు రాగలవు.

బి.ఎస్.ఎన్.ఎల్.కు 5000కోట్లు కేంద్రము నుండి డబ్బులు వచ్చినవని సి.ఎం.డి గారు మన ఎ.ఐ.సి.లో తెలియచేసారు. దాని వల్ల పెండింగ్లో ఉన్న డ్యూలు సెప్టెంబర్ 22 లోగా పే చేస్తామని చెప్పారు.

కారుణ్య నియామకాలపై నున్న నిషేదము ఎత్తివేయుటకు అందరం పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. కొత్త పమోషన్ పాలసీ రావలసిన అవసరం ఎంతైనా వుంది. ఎందుకంటే తప్పుడు ఎన్.ఇ.పి.పి.వల్ల స్టాగ్నేషన్లు రావడం వాస్తవము. టి.టి., జె.ఇ., సీనియర్ టి.ఒ.ఎ, జె.ఎ.ఒ. ప్రమోషన్ పరీక్షలు నిర్ణీత సమయాలలో జరిపి ఉత్సాహవంతులకు ఊరట కల్పించాలి. వీటిపై సి.ఎం.డి. గారు తేది. 28-08-2022 న వివరణ ఇచ్చారు. 2వ వేజ్ రివిజన్ పుణ్యమా అని వచ్చిన స్టాగ్నేషన్లు తొలగించుటకు 3వ వేజ్ రివిజన్ సాధించాల్సిన అవసరమెంతైనా యున్నది.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రాజ్యాంగ బద్ధమైన హక్కులకు భంగము కలుగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా యున్నది. కేంద్ర ప్రభుత్వము, బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్మెంట్ వి.ఆర్.ఎస్., సి.ఆర్.ఎస్, 56 (జె) ఎక్కువ పని గంటలు పనిచేయాలనే బెధిరింపులు మానుకోవాలి. అప్పుడే బి.ఎస్.ఎన్.ఎల్.కు మంచి జరుగగలదని అభిప్రాయము అని మన నాయకులు తేది. 28-08-2022 న సి.ఎం.డి. గారికి బహిరంగంగా తెలియచేసారు. గుర్తించాలి.

ఇవన్నీయు సాధించాలంటే మెజార్టీ కావాలి. మెజార్టీ రాగానే ఒంటెద్దు పోకడలకు పోకుండా అందరిని ఒక త్రాటిపైకి తెచ్చి పోరాటాలు చేయాల్సిన అవసరమెంతైనా వుంది. అంతే కానీ ఎన్నికలు రాగానే ట్రాన్స్ఫర్లు వేయిస్తాము అని అరచేతిలో స్వర్గం చూపించి బెదిరించుట, కల్లబొల్లి మాటలు మానుకొని, ఈ పరిస్థితులలో ఎలా? ఏమి చేద్దామనేది ముఖ్యం. కావున మీకందరికి విజ్ఞప్తి. మీరందరి కృషివల్ల గత నెలలో మన మెంబర్షిప్ 88కి పెరిగింది. మీరందరికి మరోసారి ధన్యవాదములు.

3. ఈ మధ్య కాలంలో మన సర్కిల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కా॥ ఎ. విశ్వనాథ్ (భాస్కర్) గారు మరణించారు. కా॥ విశ్వేశ్వర్ రావు హెచ్.టి.డి. సొసైటీ అధ్యక్షులు గారు కూడా అకాల మరణం పొందారు. అదే విధంగా అనిత ఆర్.ఎం. గారు కూడా మరణించారు. ఎన్.ఎఫ్.టి.ఇ. తెలంగాణ సర్కిల్ వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నది. వారి కుటుంబాలకు చేయూత నివ్వాలని విజ్ఞప్తి.

4. తేది. 07-08-2022న జరిగిన (జె.ఇ.టు జె.టి.ఓ) పరీక్షలో మొత్తం 549 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు ( ఒ.సి. 472, ఎస్సీ 55, ఎస్టీ 22). మన రాష్ట్రంలో 25 మంది అభ్యర్థులు జె.టి.ఓ.లుగా ఉత్తీర్ణులైనారు (ఒ.సి. 13, ఎస్సీ 8, ఎస్టీ 4). ఉత్తీర్ణులైన వారికి ఎన్.ఎఫ్.టి.యు. తెలంగాణ తరపున శుభాకాంక్షలు తెలియచేస్తున్నాము.

5) ఈ సారి ఎన్నికలలో అందరిని కలుద్దాము. చర్చిద్దాం, తప్పులు జరిగితే సరిచేసుకుందాము, చిన్న చిన్న వాటిపై తీగలాగకుండా అందరము ఒకటిగా పని చేసి, ఎన్.ఎఫ్.టి.ఇ. - బి.ఎస్.ఎన్.ఎల్.కు మంచి మెజార్టీని తేవడానికి పూనుకోవాలని మరో సారి మనవి చేస్తున్నాను.

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్థిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**